క్లుప్తంగా

ఖుర్బానీ వ్యర్థాల సేకరణకు కవర్ల పంపిణీ


కవర్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

భువనగిరిటౌన్ : బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ నిర్వహించే వ్యర్థాలను రోడ్లపై పడేయొద్దని మున్సిపల్ అధికారులు కోరారు. గురువారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ నిర్వహించే వ్యర్థాల సేకరణకు కవర్లను పంపిణీ చేశారు. ఖుర్బానీ వ్యర్థాలను రోడ్లపై పడేస్తే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పంపిణీ చేసిన కవర్లలో వ్యర్థాలను వేసి మున్సిపాలిటీ వాహనాలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


రచ్చ యాదగిరి

రామన్నపేట: రామన్నపేట సీపీఐ పట్టణ కమిటీని గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మహా సభలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రచ్చ యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఏనూతుల రమేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, బాలగోని మల్లయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, పల్లె మల్లేశం, గంగాపురం మల్లమ్మ, కృష్ణ, మల్లేశం, కల్యాణ్, యాదగిరి, సుదర్శన్, పట్ల నర్సింహ, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ పెయింటింగ్ యూనియన్..
యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ పెయింటింగ్ యూనియన్ కమిటీ ఎన్నికను గురువారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పంజాల సురేష్, గౌరవ అధ్యక్షుడిగా పంజాల మురళి, ఉపాధ్యక్షులుగా బోల్లపల్లి నాగరాజు, కార్యదర్శిగా భూష సిద్దులు, కోశాధికారిగా బేతి నవీన్, సహాయకార్యదర్శిగా పరశురాములు నియమితులయ్యారు. కార్యక్రమంలో సభ్యులు అశోక్, విక్రమ్, మల్లేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కనకదుర్గా దేవి కల్యాణోత్సవం


కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

ఆలేరు: పట్టణంలోని శ్రీ కనకదుర్గా దేవి ఆలయంలో గురువారం శ్రీమల్లికార్జునస్వామి, శ్రీకనకదుర్గా దేవి, మల్లీశ్వరస్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

భువనగిరి : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తాజీపూర్ గ్రామంలో భువనగిరి- బొమ్మలరామారం ప్రధాన రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోమ్మారపు రామకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అటెండర్‌పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం: అటెండర్‌పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండం వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీజీటీఏ ప్రధాన కార్యదర్శి పల్లవి, పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

ఆలేరు : ఆలేరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవా రం తుర్కపల్లిల బహిరంగ సభలో సీఎం ప్రకటన చేయాలన్నారు.

వంద పడకల ఆస్పత్రికి హామీ ఇవ్వాలి
ఆలేరు: ఆలేరులో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం హామీ ఇచ్చేలా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ చూపాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

భువనగిరిటౌన్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నా రు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే పర్యావరణం బాగుండాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్రియ విద్యాలయం వద్ద వనమహోత్సవం పేరిట, అమృత్ మిత్ర (ప్రతి మహిళకు ఒక చెట్టు) స్కీం కింద మహిళా సంఘాలు, మెప్మా సిబ్బంది చెరువు కట్ట వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సహాయక ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్, వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది, కేంద్రియ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


భువనగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది


భూదాన్‌పోచంపల్లి : మొక్కలు నాటిస్తున్న మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి


రామన్నపేట : కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న సీనియర్ సివిల్ జడ్జి బి.సబిత


చౌటుప్పల్ : మొక్క నాటి నీళ్లు పోస్తున్న మార్కెట్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్

పర్యావరణాన్ని కాపాడుకోవాలి
పర్యావరణాన్ని కాపాడుకోవాలి యాక్షన్‌ఎయిడ్ ప్రోగ్రాం లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాక్షన్‌ఎయిడ్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పశు గణాభివద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఏరువాక కేంద్రం, డాట్ సెంటర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్, కమ్యూనిటీ ట్రైనర్ సురుపంగ శివలింగం , కవిత, శోభారాణి, చంద్రకళ, మాధవి, కానుగంటి శ్రీశైలం, ప్రతిభ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో ఉమన్స్ ఫర్ ట్రీ ప్లాంటేషన్‌లో భాగంగా స్వయం సహాయ సంఘాల మహిళలతో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్లు రాజేశ్, ఆదిత్య, జూనియర్ అసిస్టెంట్ ఖయ్యూమ్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి
చౌటుప్పల్ : పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ అన్నారు. గురువారం దివీస్ పరిశ్రమలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పరిశ్రమ ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పర్యావరణ భద్రత సూచిక బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిశ్రమ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డీవీ.రాఘవేంద్రరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలోని నాగులకుంట, ఊరచెరువు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.నర్సింహ్మారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ డిల్లీ చంద్రకళ, మాజీ కౌన్సిలర్ పోలోజు వనజఅనిల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి
రామన్నపేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి బి.సబిత అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని రామన్నపేట కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్, ఉపాధ్యక్షుడు యాదాసు యాదయ్య, న్యాయవాదులు జినుకల ప్రభాకర్, కేమ రామదాసు, మామిడి వెంకట్‌రెడ్డి, దినేష్‌కుమార్, నోముల స్వామి, కూనూరు శ్రీనివాస్ రమేష్, సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

తుర్కపల్లి : మండలంలోని తిరుమలపూర్ లో నిర్వహించనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు అన్నారు. గురువారం తిర్మాలపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి బహిరంగ సభా స్థలాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో మదర్ డైరి చైర్మన్ గుడిపాటి మదుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధి బొజ్జ సంద్యా రాణి, శంకర్ నాయక్, చాడ బాస్కర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, భరత్ గౌడ్, మల్లేష్,వెంకటేష్,గౌడ్, ఐలయ్య, రాములు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తుర్కపల్లి మండలం తిర్మలాపురంలో శుక్రవారం నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వరరాజు అన్నారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, అశోక్, జితేందర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


మాట్లాడుతున్న ముక్కెర్ల యాదయ్య

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట ప్రచార జాత మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాచారి, ఆడిట్ కమిటి కన్వీనర్ జె. కరుణాకర్, ఉపాధ్యాయులు తొౖర ఉప్పలయ్య, దొడ్డి రవి, సోమయ్య, ఎల్లయ్యతో పాటు మాజీ ఎంపీటీసీ యాస కవిత, వివిధ పార్టీల నాయకులు వేముల భిక్షం, రచ్చ గోవర్ధన్, కానుగంటి శ్రీశైలం, నల్ల చంద్రస్వామి, కందారపు శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలి

రామన్నపేట : భువనగిరి మండలం నందనం గ్రామంలోని నీరా, తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలగోని జయరాములు డిమాండ్ చేశారు. గీత కార్మికులకు సమస్యల పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగ లేఖను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాగిరు కిష్టయ్య, బావండ్లపల్లి బాలరాజు, బత్తుల లక్ష్మయ్య, అంతటి అశోక్, మారగోని అశోక్, అబ్బగాని భిక్షం, ఎర్ర రవిందర్, కూనూరు మల్లేశం, మునుకుంట్ల లెనిన్, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా


ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

భువనగిరిటౌన్ : రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెపు అడవయ్య , బేజాడి కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్, ఎఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షుడు చిరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి , తమ్మిడి అంజయ్య, కోశాధికారి బర్మబాబు, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐ ఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, పీఓడబ్ల్యూజిల్లా కార్యదర్శి ఆర్ సీత, పగడాల శివ, బుడిగె లక్ష్మయ్య, సమర సింహారెడ్డి, భూష శ్రీశైలం, బడికే ఉపేందర్ , ఇక్కిరిసిద్దులు, గడ్డం మంకయ్య , కుర్రి మార్కండేయ, గోరుగంటి ముత్యాలు, సుంచు రాములు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న వనం ఉపేందర్

ఆత్మకూరు(ఎం): దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల హక్కుల చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు ఆయన విమర్శించారు. వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు రచ్చ భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల గౌరవ అధ్యక్షుడు వేముల భిక్షం, ప్రధాన కార్యదర్శి సూదగాని వెంకన్న, నాయకులు బుర్ర మధు, హరిబాబు, రాములు, చంద్రయ్య, హేమలత, శ్రీను, మల్లయ్య తది తరులు పాల్గొన్నారు.


క్యూబాకు అండగా నిలవాలి


విరాళాలు సేకరిస్తున్న నాయకులు

రామన్నపేట : క్యూబా దేశానికి అండగా నిలవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. గురువారం రామన్నపేట మండలకేంద్రంలో క్యూబా సంఘీభావ నిధిని సేకరించి మాట్లాడారు. అమెరికా ఆయుధ సంపత్తితో చిన్నదేశాలను బెదిరింపులకు గురి చేస్తూ పేదరికంలోకి నెట్టేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ఆవనగంటి నాగేష్, మేడి గణేష్, మెట్టు శ్రవన్, దోమలపల్లి నర్సింహ, శానగొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వలిగొండ : క్యూబా దేశానికి అండగా నిలవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, గార్దాసు నర్సింహ, బొడ్డుపెల్లి భిక్షపతి, శీలం ఇందిరా, మచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం


చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గొసికొండ గ్రామానికి చెందిన కాసుల బాలరాజు వ్యవసాయ క్షేత్రంలో గల విద్యుత్ స్తంభం చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉంది. శిథిలావస్థకు చేరిన విద్యుత్‌స్తంభాన్ని తొలగించి అదే స్థానంలో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

లైట్ మోటార్ వెహికిల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాము


రాముగౌడ్

చౌటుప్పల్ : లైట్ మోటార్ వెహికిల్ హెల్పర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన వర్కాల రాము గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా అవిశెట్టి నర్సింహ, ఉపాధ్యక్షుడిగా పులకరం రాజు, ప్రధాన కార్యదర్శిగా కేతరాజు వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా పాలమాకుల అశోక్, రేవల్లె లింగస్వామి, సభ్యులుగా పబ్బు సత్యం, చంద్రయ్య, తూర్పాటి యాదయ్య, వర్కాల ప్రసాద్, పర్సగోని శివకుమార్, స్వామి, గౌ రవ సలహాదారులుగా సత్యం, పస్తం మహంకాళి, కటికం అంజయ్య, పాలెం శంకర్ ఎన్నికయ్యారు.

రెవెన్యూ సదస్సు వాయిదా

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి, కొమ్మాయిపల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించాల్సిన రెవెన్యూ సదస్సులను వాయిదా వేస్తున్నట్లు తహసీల్దా ఎస్.హరికష్ణ తెలిపారు. ఆయా గ్రామాల్లో ఈ నెల 19న రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కూనూరు, అనాజీపురం , ముస్త్యాలపల్లి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి


మోత్కూరు : రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న తహసీల్దార్ జ్యోతి


భువనగిరి : రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ అంజిరెడ్డి


రాజాపేట : రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం
భూదాన్‌పోచంపల్లి : భూ భారతితో సమస్యలు పరిష్కారం అవుతాయని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జిబ్లక్‌పల్లి, పెద్దరావులపల్లి గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్‌ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఏఆర్‌ఐ సత్యనారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మాధురి సౌజన్య, రహీంషరీఫ్, రేష్మ, మాజీ సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆర్ల లింగస్వామి, ఆర్ల వెంకటేశ్, మట్ట దర్శన్, మాజీ ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, చేగూరి ప్రభాకర్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మోటె బాలు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నర్సాపురం, బూర్గుపల్లి గ్రామాల్లో గురువారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్‌ఐలు రమేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని జైనపల్లి, రాఘవాపురం గ్రామాల్లో గురువారం భూ భారతిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు, ఈ సందర్భంగా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీటీ భగత్, ఆర్‌ఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నిధానపల్లిలో గురువారం భూ భారతి రైతు సదస్సును నిర్వహించారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

కార్యక్రమంలో డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్‌ఐలు శోభ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని తహసీలల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఫక్కీరుగూడెం, జలాల్‌పూర్ గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఐలు వెంకట్ రెడ్డి, నరేష్, మాజీ సర్పంచ్‌లు మేడబోయిన గణేష్, సంగిశెట్టి వెంకటేష్ పంచాయితీ కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో రైతులకు మేలు
వలిగొండ : భూ భారతితో రైతులకు మేలు జరుగుతుందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని గోకారం, ముద్దాపురం గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ పల్లవి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం, మాసాన్‌పల్లి గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎంఆర్‌ఐ అనసూర్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం
మోత్కూరు : రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ జ్యోతి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉపేందర్, దాసరి శ్రీనివాస్, ఆర్.సుమన్, సర్వేయర్ ఎండీ ఖాజా, గణాంక అధికారి కృష్ణ పాల్గొన్నారు.


గుండాల : మాట్లాడుతున్న తహసీల్దార్ హరికృష్ణ


రామన్నపేట : మాట్లాడుతున్న తహసీల్దార్ లాల్‌బహదూర్ శాస్త్రి


బీబీనగర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం: మండలంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా నాయకుడు గుర్రం ప్రవీణ్ రెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన బీజేవైఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని రామలింగంపల్లి రెవిన్యూ పరిధిలో వందల ఎకరాలలో ప్రభుత్వం భూమి అన్యాక్రాంతం అవుతుందన్నారు. అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఇండస్ట్రీరియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మధు యాదవ్, బీజేవైఎం నాయకులు సతీష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎంలో పలువురి చేరిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్, తుక్కాపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ఆధ్వర్యంలో సీపీఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ నెల 9,10,11తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించ తలపెట్టిన సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త లలిత, మారుతి, హరిబాబు, బుగ్గరాములు, ఐలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు


బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు డప్పు వాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి బోనాలు సమర్పించారు. ఈ వేడుకలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, మాజీ సర్పంచ్ కంటె రాములు, సామ రవీందర్‌రెడ్డి, బాత్క లింగస్వామి, రాజిరెడ్డి, జగన్‌రెడ్డి, కందాల సత్తిరెడ్డి, కంటె లింగస్వామి, ఆయా పార్టీల నాయకులు పాటి సుధాకర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, నోముల మాధవరెడ్డి, సిలువేరు శేఖర్, కల్యూరి శ్రీకాంత్, తోట శ్రీనివాస్, చింతల శ్రీశైలం, నోముల బస్వారెడ్డి, దుద్యాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం
మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవ విగ్రహాలను శ్రీ వేంకటేశ్వర స్వామి కాలనీ నుంచి అంబేడ్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఎస్ఐ డొమ్మినేటి నాగరాజు, రాజు, పట్వారి అంజయ్య, నర్సింహ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని విత్తన, ఎరువుల దుకాణాలను గురువారం ఏఓ దుర్గేశ్వరి తనిఖీ చేశారు. లైసెన్స్ గల డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఎరువుల బిల్లులను విధిగా తీసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరిచుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

అడ్డగూడూరు : విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని మానాయికుంట గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం.. మానాయికుంట కు చెందిన దేశబోయిన శ్రీశైలా నికి చెందిన ఎద్దు పొలంలో మేస్తుండగా సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.70 ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.